బావను హత్య చేసిన బావమరిది

మల్కాజిగిరి, మే 7: కుటుంబ తగాదాలతో బావను బావమరిది హత్య చేశాడు. అల్వాల్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ కథనం ప్రకారం.. భారతీనగర్‌కు చెందిన యోగేందర్(40), జానకి దంపతులు. ఇటీవల భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవ విషయాన్ని జానకి తన సోదరుడైన సుబ్రహ్మణ్యంకు ఫోన్ ద్వారా తెలిపింది. ఆగ్రహంతో జానకి ఇంటికి వచ్చిన సుబ్రహ్మణ్యం.. బావతో ఘర్షణకు దిగాడు. అర్ధరాత్రి జరిగిన ఈ గొడవలో ఆగ్రహంతో ఉన్న సుబ్రహ్మణ్యం తన బావ యోగేందర్ తలపై బండరాయితో దాడి చేసి హత్య చేశాడు. ఆ తర్వాత సోదరితో కలిసి పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

వాహనాల దొంగ అరెస్టు

ఎల్బీనగర్ , మే 7: జల్సాలకు అలవాటుపడి, పార్కింగ్ చేసిన వాహనాలు, తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడి తప్పించుకు తిరుగుతున్న ఓ పాత నేరస్తుడిని చైతన్యపురి పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి వద్దనుంచి 15 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. వనస్థలిపురం ప్రాంతానికి చెందిన పగడాల గణేశ్ (28) జల్సాలకు అలవాటు పడి, డబ్బు కోసం పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను, తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి దొంగతనాలు చేస్తున్నాడు. చోరీ సొత్తును విక్రయించగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నాడు. 28 ఏండ్ల వయసున్న గణేశ్.. 21 కేసుల్లో నిందితుడు. గణేశ్‌ను అరెస్టు చేసిన పోలీసులు.. అతడి వద్ద నుంచి రూ. 15 లక్షల విలువజేసే వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

చిక్కడపల్లి శాఖ
H.No. 1-1-230/11/2, మెయిన్ రోడ్, చిక్కడపల్లి, హైదరాబాద్–500 020.

SARFAESI చట్టం, 2002 క్రింద ఇ–వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకం ప్రకటన.

శ్రీమతి తడ్ల రాధిక, ఇం.నం. 1–8–467/1, చిక్కడపల్లి, హైదరాబాద్–500020 మరియు **శ్రీ తడ్ల నర్సింగ్ రావు**, ఇం.నం. 1–8–467/1, చిక్కడపల్లి, హైదరాబాద్–500020 (రుణగ్రహీతలు) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిక్కడపల్లి శాఖ–00761**కు బకాయి కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీతోసహా **30.04.2024** నాటికి **రూ. 23,98,557.75 (ఇరవై మూడు లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందల యాభై ఏడు రూపాయల డెబ్బై ఐదు పైసలు మాత్రమే)**లను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిక్కడపల్లి శాఖ–00761** (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'', ''ఏది వుంటే అది'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన **29.05.2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. వేలం కొరకు ఆస్తి వివరణ, రిజర్వు ధర, బయానా, వేలం తేది మరియు సమయం, బిడ్ మొత్తం వివరాలు దిగువ ఇవ్వబడినవి:

స్థిరాస్తి వివరణ

తురబ్‌నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్ వద్ద గల ''ఉపాసన రెసిడెన్సీ'' నందు 220 చ.గజాల మొత్తంలో 31.41 చ.గజాల దామాషా అవిభాజ్య వాటా భూమితోపాటు కామన్ ఏరియాలతో కలిపి, 975 చ.అడుగుల బిల్టప్ ఏరియా కలిగిన 3వ అంతస్తులోని MCH No. 2-2-64/5/T-1 గల నివాసిత ఫ్లాట్ నం. T-1 యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నం. T2& కారిడార్, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** ఖాళీ, **పడమర:** ఖాళీ.

రిజర్వు ధర : రూ. 23,00,000/-	**బయానా : రూ. 2,30,000/-**

ఇ–వేలం తేది మరియు సమయం: 29.05.2024న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. వరకు

బయానా మొత్తం దాఖలుకు చివరి తేది ఇ–వేలం ప్రారంభం రోజున లేదా ఆలోగా

పై ఆస్తుల తనిఖీ తేది & సమయం: 23.05.2024న మ॥ 3.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య

ఆస్తుల తనిఖీ కొరకు సంప్రదించు వివరాలు: A.లోకేష్ – 9440026200

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in** లేదా సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ **www.mstecommerce.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. కాగోరు బిడ్డర్లు సవివరమైన నియమ నిబంధనల కాపీని పైన తెలిపిన చిరునామాలో అధీకృత అధికారి నుండి కూడా తీసుకొనవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన.

పైన తెలిపిన తేదీన ఇ–వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

తేది: 07.05.2024 | **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,**
ప్రదేశం: హైదరాబాద్ | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SERVICES

★**Passport Slots @ 5 Days, Birth Day** Certificate Correction & Death Certificate, Aadhar Card, Labour Licence Marriage Certificate. 9849408579, 9985559119
NT-prasad

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-328121

PACKERS & MOVERS

★**Sri Sai Packers & Movers Local and all over India,** Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-328125

BUSINESS OFFER

★ఫ్రాంచైసీ తీసుకోండి లేదా ఒకసారి పెట్టుబడి పెట్టి ప్రతిరోజు లాభాలు పొందవచ్చు అగ్రిమెంట్ కలదు ఆఫీస్ అడ్రస్ నాగోల్ ఎక్స్ రోడ్: 9381721590
NT-339503

SHARES

★**Free Demat Account, Free** Service, Invest Stocks Daily Returns, Monthly Returns, Kukatpally. For details Call: 9177251589
NT-327704

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083.
NT-311886

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: 26/5 చార్‌ధాం, 11/6 నేపాల్ ముక్తినాథ్, 7/7 నవాదేవి అమరనాథ్, 10/7 వైష్ణవి అమరనాథ్ @ 9908844377
NT-311998

LAND FOR SALE

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716.
NT-328341

HOUSE FOR SALE



★**New Maruthi Nagar, Dr. A.S.** Rao Nagar, ECIL, House for Sale in 323 sq. yds, East Face, 25' Feet Road, @ 2 Cr. Ph: 9959151595
NT-328136

WANTED

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవము కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883
NT-339501

★**Required Qualified & Experienced** Lady Teachers for SAV HIGH SCHOOL (EM) Anantha Saraswathi Nagar East Anand Bagh. Contact: 9985645292, 9701264412
NT-327615

★**R.D.Infra Developer's** లో ఔత్సాహికులైన యువతి యువకులు కావలెను, Salary మరియు Commission basis లో Contact: 8179595107.
NT-prasad

★**Wanted Vice Principal, Front Office** Coordinator (Female) Computer Operator, Pre primary Teachers, incharge, Primary Social, Maths, Science Higher English, Social, Maths, Physics, Biology Teachers for a Reputed School at Tilaknagar: 7036848586, 8498088747
NT-5880

అర్జెంటుగా కావలెను

★**RTC లో పనిచేయుటకు ITI Motor, Diesel** Machanics, Electricians and సెక్యూరిటీ గార్డ్స్ కావలెను (వసతి సౌకర్యం కలదు) Ph: 040-66366664, 9246663777, 9392663777.
NT-311994

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్	9182777202	అమీర్‌పేట్, మెహిదీపట్నం	9182777126	దిల్‌సుఖ్‌నగర్	9182777805
మల్కాజిగిరి, E.C.I.L.	9182777125	ఉప్పల్, తార్నాక	9182777806	B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్	9182777204
		L.B.నగర్, వనస్థలిపురం	9182777209	కూకట్‌పల్లి, బాలానగర్	9182777205

జిల్లాలో పోలింగ్‌కు సర్వం సిద్ధం

అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్ కాస్టింగ్

జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్ వెల్లడి

సిటీబ్యూరో, మే 7(నమస్తే తెలంగాణ): జిల్లాలో మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల పోలింగ్ నిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నదని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్, నగర సీపీ శ్రీనివాస్‌రెడ్డితో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు అనుదీప్ దురిశెట్టి, హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్ మాట్లాడుతూ.. హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గానికి 30 మంది అభ్యర్థులు, సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గానికి 45 మంది అభ్యర్థులు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 45,91,201 మంది ఉన్నారని, అందులో 23,38,857 మంది పురుషులు, 22,52,008 మంది మహిళలు, 336 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని వివరించారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 3,986 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశామన్నారు. అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్ కాస్టింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మ్యాన్ పవర్, మిషనరీ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. 1,250 మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను మైక్రో అబ్జర్వర్లుగా నియమించి, శిక్షణ ఇచ్చామన్నారు. వీరు ఎన్నికల అబ్జర్వర్లకు సమాచారం పంపిస్తారని తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్‌లో మహిళా పోలింగ్ అధికారిని కేటాయించామని చెప్పారు. పోలింగ్ శాతం పెరిగేలా పెద్ద ఎత్తున స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ కొరకు 16,776 మంది దరఖాస్తు చేశారని, ఇప్పటివరకు 9,266 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు, ఓటర్ గైడ్ ఇన్ఫర్మేషన్ బుక్ లెట్‌ను పంపిణీ చేయడంతో పాటు ఇంటింటికీ స్టిక్కర్ వేస్తున్నామని తెలిపారు.

సుమారు రూ.39 కోట్ల విలువైన నగదు, అక్రమ మద్యం సీజ్

జిల్లాలో ఇప్పటివరకు రూ.38,55,72,637 విలువ చేసే నగదు, ఇతర విలువైన వస్తువులు, అక్రమ మద్యంను పట్టుకుని సీజ్ చేసినట్టు తెలిపారు. అందులో ఇప్పటి వరకు డీజీసీ ద్వారా రూ. 4,12,03,655 నగదు, ఇతర వస్తువులు విడుదల చేసినట్టు పేర్కొన్నారు. ప్రతి లొకేషన్‌లో మెడికల్ సిబ్బంది, మెడికల్ కిట్‌తో అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తున్నామని డీఈఓ వివరించారు.

పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చర్యలు: నగర సీపీ శ్రీనివాస్‌రెడ్డి

పోలింగ్ సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని నగర సీపీ శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. డీఆర్సీ, స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్ల వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని, మే 11వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ప్రచార కార్యక్రమాలు నిషేధమన్నారు. ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అనంతరం పోలింగ్ తేదీని సూచించే ఓటరు స్టిక్కర్, ఐ ఓట్ ఫర్ షూర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అదనపు కమిషనర్ అలివేలు మంగతాయారు, హోం ఓటింగ్ నోడల్ అధికారి డిప్యూటీ కలెక్టర్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఆర్‌పీఎస్ నేత నందకిశోర్

పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు మద్దతు: ఎంఆర్‌పీఎస్

ముషీరాబాద్, మే 7: తెలంగాణ ఆవిర్భావం నుంచి బీఆర్‌ఎస్ పార్టీకి అండగా ఉన్న ఎంఆర్‌పీఎస్ ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో మరోమారు మద్దతునిస్తున్నట్లు టీఎంఆర్‌పీఎస్ ప్రతినిధులు తెలిపారు. మాదిగల సంక్షేమానికి బీఆర్‌ఎస్ పార్టీ విశేషంగా కృషి చేసిందని, అండగా నిలిచిన పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. మంగళవారం విద్యానగర్‌లోని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఆర్‌పీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కర్నాల నందకిశోర్, ప్రధాన కార్యదర్శి ఎర్ర నాగేశ్ మాట్లాడుతూ.. యావత్తు మాదిగలు బీఆర్‌ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో ప్రజలను మాయచేసి అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ మంత్రి వర్గంలో మాదిగలకు స్థానం కల్పించకుండా మోసం చేసిందన్నారు. పార్లమెంటు సీట్ల కేటాయింపులో సైతం దారుణంగా దగా చేసిందని మండిపడ్డారు. పెద్ద ఎత్తున ఓటు బ్యాంకు ఉన్న మాదిగలకు కీలక పదవులు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. బీజేపీని చిత్తుగా ఓడించాలన్నారు. బీఆర్‌ఎస్ సికింద్రాబాద్ పార్లమెంటు అభ్యర్థి పద్మారావు గౌడ్ గెలుపు కోసం నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి, గెలుపు కోసం కృషి చేయాల్సిందిగా పిలుపునిచ్చినట్టు చెప్పారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు కాసర్ల సురేశ్, చంద్రశేఖర్, శ్యాంరావు, వెంకటేశం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి

చిక్కడపల్లి, మే 7: చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులపై ఒత్తిడి తేవాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించే పార్టీకే మద్దతు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. స్వాతంత్య్రం వచ్చి 76 ఏండ్లు గడిచినా ఈ దేశంలో బీసీ కులాలకు అన్ని రంగాల్లో సమాన వాటా లభించలేదన్నారు. దేశంలో ఓ సర్వే ప్రకారం 49 శాతం ప్రజలు పేదరికంతో జీవిస్తున్నారని వివరించారు. కేంద్రంలో అనేక ప్రభుత్వాలు మారుతున్నా.. బీసీల వాటా బీసీలకు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్య దేశం.. బీసీలు బిచ్చగాళ్లు కాదని, వాటాదారులు తమ వాటా ఇవ్వకపోతే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. త్వరలో జరిగే జనగణనలో కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, జాతీయ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సులో సంఘం నాయకులు గుజ్జ సత్యం, నీల వెంకటేశ్, గౌరిగె మల్లేశ్, బోయ గోపి, రామకృష్ణ, బైరి రాంచందర్ యాదవ్, పృథ్వీ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, శారదా దేవి, రమాదేవి పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభించిన రాష్ట్ర వైద్య విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ వాణి, దవాఖాన సూపరింటెండెంట్ మహబూబ్ ఖాన్

అవగాహనతోనే ఆస్తమా నియంత్రణ

వెంగళరావునగర్, మే 7: అవగాహనతోనే ఆస్తమాను నియంత్రించవచ్చని రాష్ట్ర వైద్య విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ వాణి అన్నారు. ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా ఎర్రగడ్డలోని ప్రభుత్వ ఛాతీ దవాఖానలో మంగళవారం ఆస్తమా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఛాతీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ మహబూబ్‌ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీని డాక్టర్ వాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్తమా వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవడం, మంచి జీవశైలి, కాలుశ్యానికి దూరంగా ఉండటం వంటి చర్యల ద్వారా ఆస్తమా నుంచి దూరంగా ఉండవచ్చని తెలిపారు. డాక్టర్ మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ.. 45 ఏండ్లు దాటిన 50 శాతం మంది భారతీయుల్లో అనారోగ్యకరమైన ఊపిరితిత్తులు ఉన్నట్లు పరిశోధనల్లో తేలిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఆస్తమా వ్యధిగ్రస్తులు ఉన్నారని తెలిపారు. ఆస్తమాను సకాలంలో గుర్తించడం, సరైన చికిత్స తీసుకోవడం ద్వారా ఆస్తమాను దూరం చేసుకోవచ్చన్నారు. ఆస్తమా, సీపీఓడీ వ్యాధి గ్రస్తులకు దేశంలో ఇన్ హేలర్ పరికరాలు, మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఛాతీ దవాఖాన పరిపాలన భవనం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఎస్‌ఆర్ నగర్ మీదుగా తిరిగి ఛాతీ దవాఖానకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ నరేందర్, ఇతర వైద్యులు, వైద్య విద్యార్థులు, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరేండ్ల బాలిక కిడ్నాప్, వేధింపులు

నిందితుడికి 20 ఏండ్ల జైలు శిక్ష

సిటీబ్యూరో, మే 7 (నమస్తే తెలంగాణ): ఆరేండ్ల బాలికను కిడ్నాప్ చేసి, లైంగిక వేధింపులకు గురిచేసిన నిందితుడికి 20 ఏండ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ హాక భవన్‌లోని పోక్సో కోర్టు స్పెషల్ సెషన్స్ జడ్జి పుష్పలత మంగళవారం తీర్పు వెల్లడించారని నగర మహిళా భద్రత డీసీపీ దార కవిత తెలిపారు. డీసీపీ కథనం ప్రకారం.. 2020లో మాదన్నపేట ఠాణా పరిధిలో నివాసముండే బాధితురాలి తల్లికి ఇద్దరు పిల్లలు. అందులో ఆరేండ్ల బాలికను నిందితుడైన మహ్మద్ సలీం(45) కిడ్నాప్ చేసి, టెర్రస్‌పైకి తీసికెళ్లి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. బాలిక కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో మాదన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. భరోసా కేంద్రంలో బాధితురాలి వాంగ్మూలం రికార్డు చేసి, వైద్య సహాయం అందించారు. సంతోష్‌నగర్ ఏసీపీ శివరామ శర్మ నేతృత్వంలో ఎస్సై సతీశ్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయస్థానం.. నిందితుడికి శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది. బాధితురాలికి రూ. 2 లక్షల పరిహారాన్ని విడుదల చేయాలని ఆదేశించారు. బాధితురాలికి అండగా ఉండి, నిందితుడికి శిక్ష పడేలా చేసిన సిబ్బందిని సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.

చైన్ స్నాచింగ్ చేసిన ప్రేమికుల అరెస్టు

మల్కాజిగిరి, మే 7: జల్సాల కోసం అప్పులు చేశారు.. డబ్బు కోసం చైన్ స్నాచింగ్ చేసిన ప్రేమికులు అల్వాల్ పోలీసులకు పట్టుబడ్డారు. అల్వాల్ క్రైం ఇన్‌స్పెక్టర్ రాజేందర్ గౌడ్ కథనం ప్రకారం.. అల్వాల్ హిల్స్‌కు చెందిన సువర్ణ ఆదివారం సాయంత్రం నడుచుకుంటూ వెళ్తుండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన యువతీయువకుడు ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును తెంచుకొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇందిరాగాంధీ చౌరస్తాలో పోలీసులు చేపట్టిన తనిఖీల్లో భాగంగా ఓ ద్విచక్ర వాహనాన్ని ఆపారు. ఆ వాహనంపై కుత్బుల్లాపూర్‌కు చెందిన సాయి తరుణ్(23), సౌమ్య(19) ఉన్నారు. వీరిద్దరూ విద్యార్థులే. అయితే, అనుమానాస్పదంగా కనిపించిన వారిని పోలీసులు ప్రశ్నించగా.. చైన్ స్నాచింగ్ చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి మూడున్నర తులాల బంగారు చైన్, బైకును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఫేక్ వీడియోలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

బీజేవైఎం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ తేజస్వి సూర్య

ఫేక్ వీడియోల వెనుక సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నాడని ఆరోపణ

మారేడ్‌పల్లి, మే 7: బీజేపీ పార్టీని అబాసుపాలు చేయడానికి కొన్ని ఫేక్ వీడియోలను తయారు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఈ ఫేక్ వీడియోల వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నాడని బీజేవైఎం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ తేజస్వి సూర్య ఆరోపించారు. మహేంద్రహిల్స్‌లో జీజేవైఎం అధికార ప్రతినిధి మల్క యశస్వి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తేజస్వి సూర్య మాట్లాడుతూ.. మహిళలపై అఘాయిత్యాలను ఎన్డీయే ఎప్పుడు సహించదని అన్నారు. శాంతి భద్రతల విషయంలో కర్ణాటక ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని తెలిపారు. ఎన్డీయే మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగం మారుస్తారని, రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ 15 పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. అవినీతి, ఉగ్రవాద రహిత దేశంగా భారత్‌ను తీర్చిదిద్దడంలో మోదీ చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని దేశాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బీజేపీ కృషి చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు ఓట్ల రూపంలో తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. ఇలాంటి వారిని చట్టం ఎప్పటికైనా శిక్షిస్తుందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు మల్క కొమరయ్య, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, ప్రధాన కార్యదర్శి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎజెండాలేని జాతీయ పార్టీలు..!

సిటీబ్యూరో, మే 7 (నమస్తే తెలంగాణ) : మహానగరంలో ప్రచారమంటేనే జాతీయ పార్టీలు బెంబేలెత్తిపోతున్నాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి కండ్ల ముందే కనిపిస్తుండటంతో నగరవాసులకు ఏం జెప్పి ఓట్లు అడగాలో తెలియక కాంగ్రెస్, బీజేపీ నాయకులు సతమతమవుతున్నారు. దీంతో అభివృద్ధి పక్కనబెట్టి.. ఓట్లు వేస్తే మోదీ వస్తారని బీజేపీ, తమకు ఓటు వేస్తే రాహుల్ గాంధీ పీఎం అవుతారని రేవంత్ రెడ్డి భజన ఉపన్యాసాలతో దంచికొడుతున్నారు. ఎజెండా లేకుండా మోదీ, రాహుల్ గాంధీల చుట్టే రాజకీయాలను నడిపిస్తున్నారు. దీనికి తోడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వంద రోజులు గడిచినా.. నగరంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. మరోవైపు నగరంలో కరెంట్ కష్టాలు, నీటి సమస్యలతో జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరవాసులు కాంగ్రెస్, బీజేపీల గారడీ మాటలను పెద్దగా పట్టించుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్, బీజేపీ కార్నర్ మీటింగ్‌లు, రోడ్డుషోలకు జనం లేక వెలవెలబోతున్నాయి. మహానగరంలో జాతీయ పార్టీల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధికి జాతీయ పార్టీలు తలవంచాల్సిన పరిస్థితి వచ్చిందని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. నగర ఓటర్లను తప్పుదోవ పట్టించడం అంత తేలికైన విషయం కాదనే వాస్తవం కాంగ్రెస్, బీజేపీ అగ్రనాయకత్వానికి గత అసెంబ్లీ ఎన్నికల్లోనే బోధపడింది. ఇప్పుడు మళ్లీ లోక్‌సభ బరిలో అదే పరిస్థితి కనిపిస్తుండటంతో ఆ పార్టీల నాయకులు ఓటమి అంచనాలకు వస్తున్నారు.

కేటీఆర్‌ను ఢీ కొట్టలేం..!

కాంగ్రెస్, బీజేపీలు మళ్లీ ఢిల్లీ నాయకత్వాన్నే నమ్ముకున్నాయి. ఆయా పార్టీల అగ్ర నాయకులను ఇక్కడికి రప్పించి ప్రచారం చేయిస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీ రాష్ట్ర నాయకుల సమావేశాలను నగరవాసులు పెద్దగా సీరియస్‌గా తీసుకోవడం లేదనే ఆలోచనకు జాతీయ పార్టీల అగ్రనాయకత్వం వచ్చాయి. మహానగరంలో కేటీఆర్ ప్రచారానికి వస్తున్న ఆదరణను చూసి జాతీయ పార్టీలు దడుచుకుంటున్నాయి. అధికారంలో ఉన్నా.. కాంగ్రెస్ సమావేశాలకు జనం రావడంలేదేంటని రాష్ట్ర నాయకత్వాన్ని సైతం కేంద్ర నాయకత్వం ప్రశ్నించినట్టు సమాచారం. ప్రతిపక్షంలో ఉన్న బీఆర్‌ఎస్‌కు అంతమంది జనం వస్తుండటం లోక్‌సభలో ఆ పార్టీ విజయం ఖాయమనే సంకేతాలు ఇస్తున్నట్టు ఉన్నదని కేంద్ర నాయకులు రాష్ట్ర నాయకులతో చర్చిస్తున్నారు. మహానగరంలో బీఆర్‌ఎస్‌కు ఎందుకు అలాంటి పరిస్థితి ఉన్నదని ఆరా తీస్తున్నట్టు పార్టీ వర్గాల విశ్వసనీయ సమాచారం. కనీసం డిపాజిట్లైనా కాపాడుకోవాలంటే మోదీ, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలను రంగంలోకి దించాలని రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డిలు ఎవరి వ్యూహాలు వారు రచిస్తున్నారు. కాగా, ఎవ్వరొచ్చినా మహానగరంలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమని, ఓటర్లంతా కేటీఆర్‌కు మద్దతు ఇస్తున్నారని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

నీటి నాణ్యతలో రాజీ పడొద్దు

జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి ఆదేశం

సిటీబ్యూరో, మే 7 (నమస్తే తెలంగాణ): జలమండలి అధికారులు సమస్యాత్మక ప్రాంతాల్లో రోజూ క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఎండీ సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ సుదర్శన్‌రెడ్డి మంగళవారం జలమండలి అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగరంలో తాగునీటి సరఫరా, ట్యాంకర్ మేనేజ్‌మెంట్ స్ట్రాటజీ, ఎంసీసీ ఫిర్యాదులు, చలివేంద్రాల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా ట్రిప్పుల సంఖ్య పెంచాలని సూచించారు. ఫిర్యాదులపై దృష్టి సారించాలన్నారు. చలివేంద్రాల సంఖ్య పెంచాలన్నారు. నిర్దేశిత సమయంలో ప్రజలకు తాగునీరు అందించాలన్నారు. కింది స్థాయి సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకోవాలని, క్వాలిటీ వింగ్ అధికారులు నీటి నాణ్యతలో రాజీ పడకూడదన్నారు. తగిన మోతాదులో క్లోరిన్ శాతం ఉండేలా చూడాలన్నారు. వర్షాకాల ప్రణాళిక కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలన్నారు. కార్మికులు, సిబ్బంది ఇచ్చే రక్షణ పరికరాలు సరిపడా ఉన్నాయో? లేదో చూసుకోవాలన్నారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీటీ వాహనాల ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు. సీవరేజ్ ఓవర్ ఫ్లో సమస్యలు రాకుండా, సీవర్ జెట్టింగ్ మిషన్లు ఉపయోగించుకోవాలన్నారు. సమీక్షా సమావేశంలో డైరెక్టర్ ఆపరేషన్స్ అజ్మీరా కృష్ణ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్–2 స్వామి, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, సీజీఎంలు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

నగరంలో 1046 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు

అక్కడ కేంద్ర బలగాల మోహరింపు

సిటీబ్యూరో, మే 7 (నమస్తే తెలంగాణ): క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద కేంద్ర బలగాలను మోహరించనున్నారు. నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాలకు, కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నిక జరుగుతోంది. నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1688 పోలింగ్ లొకేషన్లలో 4027 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. అందులో 1046 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లుగా గుర్తించారు. ఆయా పోలింగ్ స్టేషన్ల వద్ద కేంద్ర బలగాలను మోహరించనున్నారు. ఇప్పటి వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలకు సంబంధించిన 47 కేసులు నమోదయ్యాయని సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి నమోదైన 457 కేసుల్లో 1020 మందిని బైండోవర్ చేసినట్లు, ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్స్ తనిఖీలు చేస్తున్నాయని, ఈ టీమ్‌లలో ఒక ఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్, ముగ్గురు ఆర్మ్‌డ్ కానిస్టేబుళ్లు, ఒక స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, ఒక వీడియో గ్రాఫర్‌తో ఒక అసెంబ్లీ సెగ్మెంట్‌కు మూడు బృందాలు, మూడు షిఫ్టుల్లో పనిచేస్తున్నాయని సీపీ తెలిపారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, అదనపు నోడల్ అధికారులు, సబ్ నోడ్ అధికారులు డ్యూటీలో ఉన్నారని సీపీ తెలిపారు. ఇప్పటి వరకు రూ. 31.2 కోట్ల సొత్తును స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.

చెక్ బౌన్స్.. లీగల్ నోటీసులు

సిటీబ్యూరో, మే 7, (నమస్తే తెలంగాణ) : చెక్ బౌన్స్ పై జీహెచ్‌ఎంసీ కఠినంగా వ్యవహరిస్తున్నది. గత ఆర్థిక సంవత్సరంలో ఆస్తిపన్ను చెల్లింపులో చెక్కుల రూపేణా ఇచ్చిన వాటిలో రూ.20కోట్ల విలువైన చెక్కులు బౌన్స్ అయ్యాయి. చెక్కులు బౌన్స్ అయ్యే వాటిలో ఎక్కువగా కమర్షియల్ ప్రాపర్టీదారులే ఉన్నారని, కొందరు ఖాతాల్లో నగదు లేకున్నా చెక్కులు ఇచ్చారని గుర్తించారు. కమర్షియల్ ట్యాక్స్‌లు రూ. లక్షల నుంచి కోట్లలో ఉంటాయి. దీంతో భారీ మొత్తంలో చెక్ బౌన్స్‌లు కావడంతో రికవరీ చేసేందుకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగానే 1200 మందివి చెక్‌బౌన్స్ అయినట్లు గుర్తించి.. వారికి లీగల్ నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న వారిలో కొందరు తిరిగి పన్ను చెల్లిస్తుండగా, మరికొందరు మొండి కేస్తున్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే భవిష్యత్తులో చెక్ బౌన్స్ పరేషాన్ లేకుండా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం జీహెచ్‌ఎంసీలో చెల్లింపుదారులు ఆన్‌లైన్, మీ–సేవ లేదా నగదు ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నారు.

డ్రగ్స్ అంటూ.. రూ. 91.64 లక్షలు టోకరా

సిటీబ్యూరో, మే 7 (నమస్తే తెలంగాణ): మీ ఆధార్ కార్డును ఉపయోగించి బ్యాంకాక్ నుంచి థైలాండ్‌కు ముంబై మీదుగా ఫెడెక్స్ కొరియర్‌లో వెళ్తున్న పార్సిల్‌లో నిషేధిత డ్రగ్స్ ఉన్నాయంటూ బెదిరించిన సైబర్ నేరగాళ్లు ఓ వృద్ధుడి వద్ద నుంచి రూ. 91.64 లక్షలు దోచేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మేము కస్టమ్స్ అధికారులం.. కొరియర్ సంస్థలో మీ పార్సిల్‌ను నిలిపివేసి, ఈ విషయాన్ని ముంబై సైబర్ క్రైమ్ ఠాణాకు పంపించామంటూ గుర్తుతెలియని ఓ వ్యక్తి బాధితుడికి ఫోన్ చేశాడు. వీడియో కాల్‌లో మాట్లాడిన నేరగాళ్లు.. బ్యాంకాక్‌లో కూడా డ్రగ్స్ సీజ్ చేశారు.. ఈ కేసుతో మీకు కూడా సంబంధం ఉన్నట్టు తెలుస్తుంది.. మనీ లాండరింగ్ కూడా జరిగింది.. మీ వద్ద అన్ని వివరాలు తీసుకోవాలంటూ.. పోలీసు దుస్తుల్లో ఉన్న సైబర్ చీటర్.. బాధితుడిని బెదిరించి, నమ్మించాడు. బాధితుడు కూడా నమ్మడంతో.. బ్యాంకు ఖాతాల గురించి ప్రస్తావించి.. బ్యాంకు వివరాలు సేకరించిన నేరగాళ్లు.. బాధితుడి బ్యాంకు ఖాతాలో ఉన్న రూ. 91.64 లక్షలు తమ ఖాతాల్లోకి బదిలీ చేసుకొని ఫోన్లు స్విచ్ఛాఫ్ చేశారు. ఇదంతా మోసమని గుర్తించిన బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

SOUTH INDIAN Bank

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్
నెం. 157/6, మొదటి అంతస్తు, CHAI కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్-500009

Ref: RO-HYD/REC/048/2024-25 తేది: 07-05-2024

[రూల్ 8(1) చూడండి] స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **రుణగ్రహీతలు M/s. శ్రీనివాస లాజిస్టిక్స్ అండ్ ట్రేడర్స్,** ఇం.నం.7-1-397/99, 32B సంజీవరెడ్డి నగర్, కమ్యూనిటీ హాల్ ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ-500038 వద్ద ఉన్నది మరియు దాని **పార్ట్‌నర్లు 1) Ms. లక్ష్మీ సాయి ప్రియ ఎల్లా, 2) శ్రీమతి పావని ఎల్లా** మరియు **హామీదారు శ్రీ వై. శ్రీనివాస శేషసాయి బాబు,** అందరి నివాసం: ఇం.నం. 7-1-397/99, 32B సంజీవ రెడ్డి నగర్, కమ్యూనిటీ హాల్ ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ-500038 వారికి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 12-01-2024 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా M/s. శ్రీనివాస లాజిస్టిక్స్ అండ్ ట్రేడర్స్ యొక్క ఖాతాలోని రుణ సదుపాయాలకు సంబంధించి నోటీసులో తెలిపిన మొత్తం 11-జనవరి-2024 నాటికి **రూ. 1,35,81,138.45 (ఒక కోటి ముప్పై ఐదు లక్షల ఎనభై ఒక్క వేల నూట ముప్పై ఎనిమిది రూపాయల నలభై ఐదు పైసలు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీని, ఖర్చులను కలిపి తిరిగి చెల్లించవలసిందిగా కోరారు.

రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత, సెక్యూరిటీ & ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13లో సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తులను **07 మే, 2024**న లాంఛనప్రాయ స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు M/s. శ్రీనివాస లాజిస్టిక్స్ అండ్ ట్రేడర్స్ యొక్క ఖాతాలోని రుణ సదుపాయాలకు సంబంధించి 30-04-2024 నాటికి **రూ. 1,44,02,487.09 (ఒక కోటి నలభై నాలుగు లక్షల రెండు వేల నాలుగు వందల ఎనభై ఏడు రూపాయల తొమ్మిది పైసలు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి సదరు మొత్తం కొరకు **ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

అమ్మకం ప్రకటన ప్రచురించుటకు ముందు ఆస్తిని విడిపించుకునే హక్కును మీకు కల్పించే SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(8) నిబంధనలు గమనించాలని రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తుల వివరణ

SRO ఎస్‌ఆర్ నగర్ హైదరాబాద్ యొక్క డాక్యుమెంటు నంబర్లు 3867/2005 & 3870/2005లో మరింత పూర్తిగా వివరించబడిన, **శ్రీ వై. శ్రీనివాస శేషసాయి బాబు & శ్రీమతి పావని ఎల్లా** పేర్ల మీద ఉన్న దానిపై అన్ని ఇతర అనుబంధ హక్కులు మరియు ఇంప్రూవ్‌మెంట్స్‌తో ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్, సంజీవరెడ్డి నగర్ వద్ద గల నం. 32/B, MIG ఇం.నం. 7-1-397/99 గల భవనంతో 319.88 చ.గజాలు (GHMC ప్లాన్ ప్రకారం నికర విస్తీర్ణం 238.20 చ.గజాలు) విస్తీర్ణం కలిగిన ఆస్తి యావత్తు మరియు **సరిహద్దులు: 1(i) 159.94 చ.గజాల విస్తీర్ణపు భూమి (ఉత్తరం వైపు 3867/2005),** ఉత్తరం: ఇం.నం. 21/B భాగం, దక్షిణం: ఇం.నం. 32/B భాగం, తూర్పు: ఇం.నం.31/B భాగం, పశ్చిమం: రోడ్డు, **1(ii) 159.94 చ.గజాల విస్తీర్ణపు భూమి (దక్షిణం వైపు 3870/2005),** ఉత్తరం: ఇం.నం. 32/B భాగం , దక్షిణం: రోడ్డు, తూర్పు: ఇంటి నం. 31/B, పశ్చిమం: రోడ్డు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించిన వారు: **శ్రీ వై. శ్రీనివాస శేషసాయి బాబు మరియు శ్రీమతి పావని ఎల్లా.**

తేది: 07-05-2024, ప్రదేశం: హైదరాబాద్ | **అధీకృత అధికారి, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్**